भारत का राजपत्र
The Gazette of India

భారత రాజపత్రము

असाधारण

EXTRAORDINARY

అసాధరణ

भाग XVI अनुभाग 1

**Part XVI Section 1**

భాగము XVI అనుభాగము 1

प्राधिकरण द्वारा प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | मंगलवार | २२ मार्च, २०२२ | माघ | खंड.३ |
| No.1 | New Delhi | Tuesday | 22 March, 2022 | Magha | Vol.3 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | మంగళవారం | 22 మార్చి, 2022 | మాఘ | సంపుటము.3 |


MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd February, 2022

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Environment (Protection) Act, 1986 (Act No.29 of 1986) (2) The Central Educational Institutions (Reservation in Admission) Act, 2006 (Act No.5 of 2007) (3) The National Waterways Act, 2016 (Act No.17 of 2016) (4) The Muslim Women (Protection of Rights on Marriage) Act, 2019 (Act No.20 of 2019) (5) The Union Territory Goods and Services Tax Act, 2017 (Act no.14 of 2017) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986 (1986లోని 29వ చట్టము), (2) కేంద్రీయ విద్యా సంస్థల (ప్రవేశములో ప్రత్యేకీకరణ) చట్టము, 2006 (2007లోని 5వ చట్టము), (3) జాతీయ జలమార్గముల చట్టము, 2016 (2016లోని 17వ చట్టము) (4) ముస్లిం మహిళా (వివాహంపై హక్కుల సంరక్షణ) చట్టము, 2019 (2019లోని 20వ చట్టము) (5) సంఘరాజ్యక్షేత్ర వస్తువుల మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 14వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కేంద్రీయ విద్యా సంస్థల (ప్రవేశములో ప్రత్యేకీకరణ) చట్టము, 2006.
## (2007లోని 5వ చట్టము)

(3 జనవరి, 2007)

కేంద్ర ప్రభుత్వం చేత ఏర్పాటు చేయబడి, నిర్వహించబడుతున్న లేదా సహాయం పొందుతున్న కొన్ని కేంద్రీయ విద్యా సంస్థలలో అనుసూచిత కులాలకు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతుల యొక్క పౌరులకు చెందిన విద్యార్థులకు ప్రవేశాలలో ప్రత్యేకీకరణ కల్పించుటకు మరియు అందుకు సంబంధించిన లేదా వాటి అనుషంగిక విషయాలను నిబంధించుటకైన చట్టము.

భారత గణరాజ్యపు యాభై ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది.

సంగ్రహనామము. 1. (1) ఈ చట్టమును కేంద్రీయ విద్యా సంస్థల (ప్రవేశములో ప్రత్యేకీకరణ) చట్టము, 2006 అని పేర్కొనవచ్చును.

నిర్వచనములు. 2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరు విధముగా ఉన్ననే తప్ప,–

(ఎ) **"విద్యా విషయక సమావేశ కాలము"** అనగా బోధన కొరకు లేదా ఏదైనా అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగం (ఫాకల్టీ)లో విద్యను నేర్పుటకు కేంద్రీయ విద్యాలయ సంస్థ తెరచి ఉండు కాలెండర్ సంవత్సర కాలావధి లేదా దానిలోని భాగము అని అర్థము;

(బి) **"వార్షికముగా అనుమతించిన సంఖ్య"** అనగా కేంద్రీయ విద్యా సంస్థలలో విద్యార్థుల ప్రవేశం కొరకు సముచిత ప్రాధికార సంస్థచే ప్రాధికారమీయబడిన ప్రతీ బోధన లేదా ఏదైనా అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగ శాఖ (ఫాకల్టీ)లో విద్యను నేర్పు కోర్సు లేదా కార్యక్రమములోని సీట్ల సంఖ్య అని అర్థము;

(సి) "సముచిత ప్రాధికారము" అనగా ఏదైనా కేంద్రీయ విద్యా సంస్థలలో ఉన్నత విద్యా ప్రమాణాల నిర్ధారణ, సమన్వయము లేదా నిర్వహణ కొరకు కేంద్ర చట్టము ద్వారా లేదా దాని క్రింద ఏర్పాటు చేయబడిన విశ్వ విద్యాలయ గ్రాంట్ల కమీషను, భారతీయ బార్ కౌన్సిల్, భారతీయ వైద్య సంబంధ కౌన్సిలు, భారత సాంకేతిక విద్యా కౌన్సిలు లేదా ఏదైనా ఇతర ప్రాధికార సంస్థ లేదా నికాయము అని అర్థము;

(డి) "కేంద్రీయ విద్యా సంస్థ" అనగా,

(i) కేంద్ర చట్టము ద్వారా లేదా దాని క్రింద ఏర్పాటు చేయబడిన లేదా నిగమిత మొనర్చబడిన ఒక విశ్వ విద్యాలయము;

(ii) పార్లమెంటు యొక్క చట్టము ద్వారా ఏర్పాటు చేయబడిన జాతీయ ప్రాధాన్యం గల సంస్థ;

(iii) విశ్వ విద్యాలయ గ్రాంట్ల కమీషన్ చట్టము, 1956 (1956లోని 3వ చట్టము) యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద డీమ్డ్ (భావించబడిన) విశ్వవిద్యాలయంగా ప్రఖ్యానించబడిన మరియు కేంద్ర ప్రభుత్వముచే నిర్వహించబడుతున్న లేదా దాని నుండి సహాయం పొందుచున్న ఏదైనా సంస్థ;

(iv) ప్రత్యక్షముగా లేక పరోక్షముగా కేంద్ర ప్రభుత్వముచే నిర్వహించబడుతున్న లేదా దానిచే సహాయము పొందుచున్న సంస్థ మరియు ఖండము (i) లేదా ఖండము (ii)లో నిర్దేశించబడిన సంఘటిత సంస్థ లేదా ఖండము (iii)లో నిర్దేశించబడిన అంతర్గత యూనిట్‌గా ఉండు సంస్థ;

(v) సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 (1860లోని 21వ చట్టము) క్రింద కేంద్ర ప్రభుత్వము చేత ఏర్పాటు చేయబడిన విద్యా సంస్థ.

(ఇ) ఫాకల్టీ (విశ్వవిద్యాలయ శాస్త్ర విభాగము) అనగా కేంద్రీయ విద్యా సంస్థల యొక్క ఫాకల్టీ అని అర్థము;

(ఎఫ్) "**మైనారిటీ విద్యా సంస్థ**" అనగా భారత సంవిధానపు 30వ అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద మైనార్టీలచే స్థాపించబడి మరియు నిర్వహించుచున్న సంస్థ మరియు పార్లమెంటు చట్టముచే లేదా కేంద్ర ప్రభుత్వముచే అట్లు ప్రఖ్యానించబడిన లేదా మైనారిటీ విద్యా సంస్థలకైన జాతీయ కమీషను చట్టము, 2004 (2005లోని 2వ చట్టము) క్రింద మైనారిటీ విద్యా సంస్థగా ప్రఖ్యానించిన విద్యా సంస్థ అని అర్థము;

(జి) "**ఇతర వెనుకబడిన తరగతులు**" అనగా సామాజికంగా మరియు విద్యా విషయకంగా వెనుకబడిన తరగతి లేదా తరగతులకు చెందిన మరియు కేంద్ర ప్రభుత్వముచే అట్లు నిర్ధారింపబడిన పౌరులు అని అర్థము;

(హెచ్) "**అనుసూచిత కులములు**" అనగా భారత సంవిధానపు 341వ అనుచ్ఛేదము క్రింద అధిసూచించబడిన అనుసూచిత కులములు అని అర్థము;

(ఐ) "**అనుసూచిత జనజాతులు**" అనగా భారత సంవిధానపు 342వ అనుచ్ఛేదము క్రింద అధిసూచించబడిన అనుసూచిత జనజాతులు అని అర్థము;

[1][(ఐఎ) నిర్దిష్టపరిచిన ఉత్తర-ఈశాన్య ప్రాంతము" అనగా అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాజ్యములు మరియు సంవిధానపు ఆరవ అనుసూచిలో నిర్దేశించబడిన అస్సాంలోని గిరిజన ప్రాంతాలతో కూడియున్న ప్రాంతము అని అర్థము;

(ఐబి) కేంద్రీయ విద్యా సంస్థలకు సంబంధించి "రాజ్య సీట్లు" అనగా అట్టి సంస్థ ఉన్న రాజ్యంలో ప్రతి అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగము (ఫాకల్టీ)లో వార్షికముగా అనుమతించిన సంఖ్య నుండి ఆ రాజ్యంలో అర్హత

---

1. 2012లోని 31వ చట్టపు 2వ పరిచ్ఛేదము ద్వారా 19.06.2012 నుండి చొప్పించబడినది.

కలిగి ఉన్న విద్యార్థులతో భర్తీ చేయుటకై ప్రత్యేకించిన సీట్లు ఏవైనా ఉన్నచో, అట్టి సీట్లు అని అర్థము;]

(జె) **"ఏదైనా అధ్యయన శాఖలో బోధన లేదా విద్యను నేర్పించుట"** అనగా బ్యాచ్‌లర్ (పట్టభద్రుడు కానటువంటి), మాస్టర్స్ (స్నాతకోత్తర పట్టభద్రుడు) మరియు విద్యా విషయక డిగ్రీల అత్యున్నత (డాక్టోరల్) స్థాయిలనే మూడు ప్రధాన స్థాయిల యొక్క అర్హతలకు దారి తీయు ఏదైనా అధ్యయన శాఖలో బోధన లేదా విద్యను నేర్పించుట అని అర్థము.

కేంద్రీయ విద్యాసంస్థలలో సీట్ల ప్రత్యేకింపు.

3. ఒక కేంద్రీయ విద్యా సంస్థలోని ప్రవేశాలలో సీట్ల ప్రత్యేకింపు మరియు దాని విస్తరణ ఈ క్రింది రీతిలో ఏర్పాటు చేయబడవలెను, అదేదనగా:-

(i) ప్రతి అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగ శాఖలో అనుమతించిన వార్షిక సంఖ్యలో పదిహేను శాతం (15%) అనుసూచిత కులాలకు;

(ii) ప్రతి అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగ శాఖలో అనుమతించిన వార్షిక సంఖ్యలో ఏడున్నర శాతం ($7^{1/2}$%) అనుసూచిత జనజాతులకు;

(iii) ప్రతి అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగ శాఖలో అనుమతించబడిన వార్షిక సంఖ్యలో ఇరవై ఏడు శాతం వెనుకబడిన తరగతులకు కేటాయించ వలెను:

[1][అయితే సంవిధానపు ఆవర అనుసూచిలో నిర్దేశించినట్లుగా గిరిజన ప్రాంతాలలో ఉన్న కేంద్రీయ విద్యా సంస్థలలోని ఏవైనా రాజ్య సీట్లు ఉన్నచో అట్టి సంస్థ ఉన్న రాజ్య ప్రభుత్వము చేత అధిసూచన ద్వారా, అధికారిక రాజపత్రములో నిర్దిష్టపరచునట్లుగా అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు ఇతర వెనుకబడిన తరగతుల కొరకు అట్టి ప్రత్యేకింపు విధానమును ఆ రాజ్య ప్రభుత్వము నిర్వహించవలెను:

1. 2012లోని 31వ చట్టపు 3వ పరిచ్ఛేదము ద్వారా 19.06.2012 నుండి చొప్పించబడినది.

అయితే ఇంకనూ, కేంద్రీయ విద్యా సంస్థలలో రాజ్య సీట్లు లేకున్నచో, మరియు అనుసూచిత కులముల కొరకు ప్రత్యేకించిన సీట్లు ఖండము (i) క్రింద నిర్దిష్టపరిచిన శాతము కంటే మించిన లేదా అనుసూచిత జనజాతుల కొరకు ప్రత్యేకించిన సీట్లు నిర్ధిష్టపరచిన ఖండము (ii) క్రింద శాతము కంటే మించిన లేదా అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు ఇద్దరికి కలిపి ప్రత్యేకించిన సీట్లు నిర్ధిష్టపరిచిన ఖండము (i) మరియు (ii)ల క్రింద మొత్తం శాతముకు మించినపుడు,

అయితే, అట్టి సీట్లు,-

(ఎ) ఈ చట్టపు ప్రారంభ తేదీకి ముందు వెంటనే ఉన్న తేదీన అనుమతించబడిన వార్షిక సంఖ్య యాభై శాతము కంటే తక్కువగా ఉన్నపుడు, ఖండము (i) మరియు (ii)ల క్రింద నిర్ధిష్టపరచినట్టి శాతముల మొత్తములో అనుమతించబడిన వార్షిక సంఖ్య యొక్క యాభై శాతమునకు తగ్గినంత మేరకు ఖండము (iii) క్రింద ఇతర వెనుకబడిన తరగతుల కొరకు ప్రత్యేకించుటకు అవసరమున్న సీట్ల మొత్తముపై శాతము, పరిమితి విధించవలెను;

(బి) ఈ చట్టపు ప్రారంభ తేదీకి ముందు వెంటనే ఉన్న తేదీన అనుమతించబడిన వార్షిక సంఖ్య యాభై శాతముకంటే ఎక్కువగా ఉన్నపుడు, అటు వంటి సందర్భములో ఖండము (iii) క్రింద ఇతర వెనుకబడిన తరగతులకు సీట్లు ప్రత్యేకించరాదు అయితే ఉత్తర-ఈశాన్య ప్రాంతములోని నిర్ధిష్టపరచిన కేంద్రీయ విద్యా సంస్థలకు సంబంధించి అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కొరకు సీట్లప్రత్యేకింపుకైన మేరకు తగ్గించరాదు.]

4. ఈ చట్టము యొక్క 3వ పరిచ్ఛేదపు నిబంధనలు ఈ క్రింది వాటికి వర్తించవు,– కొన్ని సందర్భములలో చట్టం వర్తించకపోవుట.

[1](ఎ) * * *

(బి) శ్రేష్టమైన సంస్థలు, పరిశోధనా సంస్థలు మరియు ఈ చట్టపు అనుసూచిలో నిర్దిష్టపరచిన జాతీయ మరియు వ్యూహాత్మక ప్రాధాన్యంగల సంస్థలకు:

అయితే, కేంద్ర ప్రభుత్వము, అవసరమని భావించినపుడు, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా అనుసూచిని సవరించవచ్చును;

(సి) ఈ చట్టములో నిర్వచించినట్లుగా మైనారిటీ విద్యా సంస్థకు;

(డి) ఏదైనా అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగ శాఖలో పోస్ట్–డాక్టోరల్ స్థాయితో సహా కేంద్ర ప్రభుత్వము సముచిత ప్రాధికార సంస్థలో సంప్రదించిన మీదట నిర్దిష్టపరచిన విశిష్టాధ్యయనము గల ఉన్నత స్థాయిలోని కోర్సు లేదా కార్యక్రమము.

5. (1) 3వ పరిచ్ఛేదపు ఖండము (iii)లో మరియు తత్సమయమున అమలులో ఉన్న ఏదైనా ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ, ప్రతి కేంద్రీయ విద్యా సంస్థ, సముచిత ప్రాధికారి యొక్క పూర్వానుమతితో, అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తులకైన ప్రత్యేకింపును మినహాయిస్తూ, ఈ చట్టము అమలులోనికి వచ్చు తేదీకి ముందు వెంటనే వచ్చు విద్యా విషయక సమావేశ కాలములో [2][లభించునట్టి లేదా వాస్తవంగా భర్తీ చేసినట్టి ఈ రెండింటిలో ఏది తక్కువో దాని] కంటే తక్కువ కాని సంఖ్యలో, ఒక అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగ సీట్ల పెంపు విదాయకమైనది.

1. 2012లోని 31వ చట్టపు 4వ పరిచ్ఛేదము ద్వారా 19.06.2012 నుండి ఖండము (ఎ) లుప్తము చేయబడినది.

2. 2012లోని 31వ చట్టపు 5వ పరిచ్ఛేదము ద్వారా "లభించునట్టి సీట్ల సంఖ్య" అను పదములకు బదులుగా, 19.06.2012 నుండి ఉంచబడినది.

శాఖలో దానికి అనుమతించబడిన వార్షిక సంఖ్యలోని సీట్లకు పైబడి సీట్ల సంఖ్యను పెంచుకొనవచ్చును.

(2) ఏదైనా కేంద్రీయ విద్యా సంస్థ నివేదనపై, కేంద్ర ప్రభుత్వము సముచిత ప్రాధికార సంస్థను సంప్రదించిన మీదట, విత్తీయపరమైన, భౌతిక లేదా విద్యా సంబంధమైన పరిమితులు లేదా విద్యా ప్రమాణాలు నిర్వహించుటకైన కారణాలపై సంతృప్తి చెందిన యెడల అట్టి సంస్థ యొక్క ఏదైనా అధ్యయన శాఖ లేదా శాస్త్ర విభాగ శాఖలో వార్షికంగా అనుమతించబడిన సంఖ్యను ఈ చట్టం ప్రారంభమైన వెంటనే వచ్చు విద్యా విషయక సమావేశ కాలమునకు పెంచరాదు. అయితే, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా అట్టి సంస్థలోని వార్షిక పరిమితి సంఖ్యను వెంటనే వచ్చు విద్యా విషయక సమావేశ కాలము యొక్క ప్రారంభము నుండి గరిష్టంగా [1] [ఆరు (6) సంవత్సరాల] కాలావధికి పెంచవచ్చును, మరియు అప్పుడు, 3వ పరిచ్ఛేదపు ఖండము (iii)లో నిబంధించబడినట్లుగా ఇతర వెనుకబడిన తరగతుల ప్రత్యేకింపు విస్తృతిని, ప్రతి విద్యా విషయక సమావేశ కాలములో ఇతర వెనుకబడిన తరగతుల కొరకు లభ్యమగు సీట్ల సంఖ్య, ఆ సంవత్సరము అనుమతించబడిన సంఖ్యలోని పెరుగుదలకు అనుగుణంగా ఉండునట్లుగా ఆ విద్యా విషయక సమావేశ కాలమునకు పరిమితము చేయవలెను.

2008 కాలెండర్ సంవత్సరములో ప్రారంభమగు ప్రవేశాలలో సీట్ల ప్రత్యేకీకరణ.

6. [2] [2008వ] సంవత్సరపు క్యాలెండరు సంవత్సరపు ప్రారంభమున మరియు అప్పటి నుండి ప్రారంభమగు విద్యా విషయక సమావేశ కాలములలో దాని ప్రవేశాలలో సీట్ల ప్రత్యేకీకరణ చేయు ప్రయోజనం కొరకు ఈ చట్టపు, 3, 4 మరియు 5వ పరిచ్ఛేదపు నిబంధనలను అమలు పరుచుటకు అవసరమైన అన్ని చర్యలను కేంద్రీయ విద్యా సంస్థలు చేపట్టవలెను.

---

1. 2012లోని 31వ చట్టపు 5వ పరిచ్ఛేదము ద్వారా "మూడు సంవత్సరములు" అను పదమునకు బదులుగా, 19.06.2012 నుండి ఉంచబడినది.
2. 2012లోని 31వ చట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా "2007" అను దానికి బదులుగా, 19.06.2012 నుండి ఉంచబడినది.

అధిసూచనలను పార్లమెంటు సమక్షమున ఉంచుట.

7. ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి అధిసూచనను, దానిని చేసిన వెంటనే, పార్లమెంటు అధివేశనములో ఉన్నపుడు, దాని యొక్క ప్రతి ఒక సదనము సమక్షమున మొత్తము ముప్పది దినముల పాటు ఉంచవలెను. అది ఒక అధివేశనములోను మరియు దాని వెను వెంటనే వచ్చు రెండు కంటే ఎక్కువ అనుక్రమ అధివేశములలో కూడి ఉండవచ్చును మరియు అట్లు ఉంచిన లేదా దాని అనుక్రమ అధివేశనములు ముగియు లోపల, ఆ అధిసూచనలో ఏదైనా మార్పు చేయుటకు లేదా అధిసూచనను చేయకుండుటకు పార్లమెంటు ఉభయ సదనములు అంగీకరించినచో, అటు తరువాత ఆ అధిసూచన అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే ప్రభావము కలిగి ఉండును లేదా సందర్భానుసారంగా ప్రభావ రహిత మగును. ఏమైనప్పటికినీ, అట్టి మార్పు లేక రద్దు, ఆ అధిసూచన క్రింద అంతకు పూర్వము చేసిన దేని శాసన మాన్యతకును భంగము కలిగించదు.

## అనుసూచి-I

### (4(బి) పరిచ్ఛేదమును చూడుము)

| క్రమ సంఖ్య | శ్రేష్టమైన సంస్థల పేర్లు, మొదలగునవి |
|---|---|
| 1. | హోమి బాబా జాతీయ సంస్థ, ముంబాయి మరియు దానిలో చేరియున్న అంతర్గత యూనిట్లు, అవేవనగా:-<br>(i) బాబా అణు పరిశోధనా కేంద్రము ట్రాంబే;<br>(ii) ఇందిరాగాంధీ అణు పరిశోధనా కేంద్రము, కల్పక్కం;<br>(iii) రాజా రామన్న సాంకేతిక పురోగామి కేంద్రము, ఇండోర్;<br>(iv) జీవద్రవ్య పరిశోధనా సంస్థ, గాంధీనగర్;<br>(v) వేరియబుల్ ఎనర్జీ సైక్లోట్రాన్ కేంద్రము, కొల్‌కత్తా;<br>(vi) సాహా భౌతిక శాస్త్ర పరమాణు సంస్థ, కోల్‌కత్తా;<br>(vii) భౌతిక శాస్త్ర సంస్థ, భువనేశ్వర్;<br>(viii) గణిత శాస్త్రముల సంస్థ, చెన్నై;<br>(ix) హరీష్-చంద్ర పరిశోధనా సంస్థ, అలహాబాద్;<br>(x) టాటా మెమోరియల్ కేంద్రము, ముంబై. |
| 2. | టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, ముంబై. |
| 3. | ఉత్తర-ఈశాన్య ఇందిరాగాంధీ ఆరోగ్య మరియు వైద్య ప్రాంతీయ సంస్థ, షిల్లాంగ్; |
| 4. | జాతీయ మెదడు పరిశోధనా కేంద్రము, మనేసర్, గుర్గాంవ్. |
| 5. | జవహర్ లాల్ నెహ్రూ వైజ్ఞానిక పురోగామి పరిశోధనా కేంద్రము, బెంగళూరు. |

6. భౌతిక శాస్త్ర పరిశోధనా లాభోరేటరీ, అహ్మదాబాద్.

7. అంతరిక్ష భౌతిక శాస్త్ర లేబోరేటరీ, తిరువనంతపురం.

8. భారతీయ రిమోట్ సెన్సింగ్ సంస్థ, డెహ్రాడూన్.